RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
సోమవారం । 17 । ఆగస్టు । 2026

సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయుల భారీ 2కే రన్

సీపీఎస్ రద్దు చేసి 6 డీఏలు, పీఆర్సీ ప్రకటించాలి

సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం (తెలంగాణ వాణి)

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీఆర్టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెంలో వందలాది మంది ఉపాధ్యాయులతో భారీ 2కే రన్ నిర్వహించారు. విద్యానగర్‌లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ర్యాలీని ప్రారంభించి సంఘీభావం తెలిపారు.సీపీఎస్‌ను రద్దు చేసి 6 డీఏలు, పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్లులు, పెన్షనర్ల బకాయిలు చెల్లించాలని ఉపాధ్యాయులు ప్లకార్డులతో నినదించారు. విద్యానగర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు సాగిన ర్యాలీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డీవీ, జిల్లా అధ్యక్షుడు బి.రవి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరావు, ఎస్‌కే జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్మికుడు జైత్రామ్ మృతి బాధాకరం

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

వారసత్వ ఉద్యోగం, పరిహారం, బెనిఫిట్స్ త్వరగా అందేలా చూడాలి

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతూ మున్సిపల్ కార్మికుడు భూక్యా జైత్రామ్ మృతి చెందడం బాధాకరమని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంగపేట 23వ డివిజన్‌కు చెందిన మల్టీ పర్పస్ కార్మికుడు జైత్రామ్ విద్యుత్ దీపాలు అమర్చుతూ స్తంభంపై నుంచి జారిపడి తీవ్ర గాయాలపాలైన సంగతి తెలిసిందే. ఖమ్మంలోని మమత జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారని తెలియడంతో ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సుజాత, మేయర్ మూడ్ గణేష్‌లతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరణించిన కార్మికుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలవాలని, ప్రభుత్వం, మున్సిపల్ శాఖ ద్వారా తక్షణ ఆర్థిక పరిహారం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ఉద్యోగం కల్పించేలా వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే విధంగా కార్మికుడికి రావాల్సిన అన్ని రకాల టెర్మినల్ బెనిఫిట్స్ ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన కుటుంబ సభ్యులకు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

జైత్రామ్ కుటుంబానికి అండగా ఉంటాం
సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం : కార్పొరేషన్ కార్మికుడు భూక్యా జైత్రామ్ మృతి చెందడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. విధి నిర్వహణలో గాయలపాలెం చికిత్స పొందుతున్న జైత్రామ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ ఆదివారం ఖమ్మం మమత ఆసుపత్రికి చేరుకుని జైత్రామ్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్మికుడి అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.నివాళులు అర్పించిన వారిలో కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్, కార్పొరేటర్లు బోయిన విజయ్ కుమార్, బండి నరసింహ, ధనరాజ్, దినేష్ తదితరులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే బెదిరింపు ధోరణి సరికాదు

నాకు ఏ హాని జరిగినా ఎమ్మెల్యేదే బాధ్యత జేబీపీ నేత యెర్రా కామేష్

చుంచుపల్లి (తెలంగాణ వాణి)

కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి కోసం చేపట్టిన డీపీఆర్ టెండర్లలో అవినీతిని ప్రశ్నించినందుకే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తనను వ్యక్తిగతంగా బెదిరిస్తున్నారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆరోపించారు.ఆదివారం చుంచుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అవినీతిపై ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అన్నారు. టెండర్లలో అక్రమాలను ఆధారాలతో ప్రశ్నించడంతోనే అవి రద్దయ్యాయని తెలిపారు. తనకు ఎలాంటి ప్రాణహాని జరిగినా ఎమ్మెల్యే కూనంనేని బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బెదిరింపులకు భయపడకుండా నియోజకవర్గంలో అవినీతిపై ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,భూక్యా శంకర్, సంపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు

ఫిజిక్స్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం: డిసిఓ శోభారాణి

డిండి ఆగస్టు 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)

డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో డి సి ఓ శోభారాణి ఆదేశాల మేరకు ఫిజిక్స్ టీచర్ పోస్టుకు మహిళ అభ్యర్థుల నుంచి నుండి దరఖాస్తు ఆహ్వానించడం జరుగుతుందని ప్రిన్సిపల్ శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హతలు ఎమ్మెస్సీ ఫిజిక్స్, బీఈడీ రెజ్యూమ్ సమర్పణ(జీవిగూడెం నల్గొండ) ఆగస్టు 17, 18 ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు తమ అప్డేట్ రెస్యూమ్ తో నిర్ణీత తేదీల్లో హాజరు కావాలి. క్లాస్ డెమో ఇంటర్వ్యూ ఆగస్టు 20 గురువారం జీవిగూడెం నల్గొండలో నిర్వహించడం జరుగుతుంది.